THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

100493

సంపుటి 18 సంచిక 173 | హైద్రాబాదు గురువారం 1 జులై 1965 | 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం H 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఢిల్లీలో 50 మంది ప్రదర్శకుల అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 30

కచ్ సరిహద్దు వివాద ఒప్పందానికి వ్యతిరేకంగా నేడు సెంట్రల్ సెక్రెటేరియట్ ముందు జనసంఘంవారు ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. అటల్ బిహారి వాజ్‌పాయ్ రామ్‌చంద్రబాడేలతోసహా 50 మంది ని పోలీసులు అరెస్టు చేశారు. ప్రదర్శకులు ఐ. పి. సి 144 సెక్షన్‌ను ఉల్లంఘించినందువల్ల ఈ అరెస్టులు జరిగాయి.

కచ్-సింధుసరిహద్దు పోరాటవిరమణ ఒప్పందంపైసంతకాలు

వారంరోజుల్లోగా సరిహద్దు ప్రాంతంనుండి పాక్ సైన్యాల ఉపసంహరణ పూర్తి

న్యూఢిల్లీ, జూన్ 30

కచ్ బాడువ ప్రాంతములో యుద్ధ విరమణ ఒప్పందంపై ఈవేళ మధ్యాహ్నం భారత-పాకిస్తాన్ దేశాలు సంతకాలు పెట్టాయి.

రేపు ఉదయం 6-30 నుండి అమలులోకి రాగల ఈ యుద్ధవిరమణ ఒప్పందం మీద భారత విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శి అజీంహుస్సేన్, ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ అర్షద్ హుస్సేన్‌లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బ్రిటిష్ హైకమీషనరు జాన్‌ఫ్రీమన్‌కూడా హాజరయినారు.

ఒప్పందం ప్రియంబుల్ ప్రకారం 1965 జనవరి 1 నాటి యథాతథస్థితిని పాటించడానికి ఇండియా- పాకిస్తాన్‌లు అంగీకరించినట్లు తెలుపబడింది.

ఈ ఒప్పందం వల్ల ఇండో-పాక్ సరిహద్దులు మొత్తం పొడువునా తీవ్రవాతావరణం కొంత సడ్డుబాటవుతుందని ఈ ప్రియంబుల్‌లో ఆశాభావం వ్యక్తపరుప బడింది.

యుద్ధవిరమణ విమ్మట కచ్- సింధు సరిహద్దుల గుర్తింపునకయి చర్చలు ప్రారంభం కావాల్సి ఉంది.

ఈ ఒప్పందం ప్రకారం ఉభయ దేశాలూ తమ తమ సేనల్ని ఉపసంహరించ కుంటాయి. అప్పుడు చాద్ బెట్ చౌకీని భారత పోలీసు గస్తీ దళం తిరిగి ఆక్రమించు కోవచ్చు. 1965 జనవరి 1 నాటికి ముందు తామే ఏ ప్రదేశాల్లో గస్తీ తిరుగుకున్నారో ఆ ప్రాంతాలలో ఉభయదేశాల పోలీసు గస్తీ దళాలూ తిరిగి గస్తీ ప్రారంభించవచ్చు కూడా. యుద్ధవిరమణ వెంటనే ఉభయ ప్రభుత్వాల అధికారులు సమావేశ మవుతారు. ఒప్పందం అమలును గురించి అవ్యక్తదేమయినా సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించు కొనేందుకు కూడా అవసర మైనప్పుడెల్ల ఈ అధికారుల సమావేశాలు జరుగుతూ ఉంటాయి.

మంత్రుల సమావేశం

యుద్ధవిరమణ అనంతరం నెల దినాల్లోగా ఉభయ ప్రభుత్వాల మంత్రులూ కలిసి సరిహద్దుల క్లెయిములు, వాటి గుర్తింపుల ఏర్పాట్ల దృష్ట్యా సరిహద్దుల్ని సుస్థిర పరచుటకు దానికి తత్వీకారంఅంగీకారం తెలుపుకోడానికి సమావేశ మవుతారు.

అవసరమయితే ట్రిబ్యునల్‌కు

ఒకవేళ ఈ మంత్రుల స్థాయి సమావేశములో రెండు నెలల్లోగా ఏ అంగీకారమూ కుదురకపోతే 1959 నాటి ఒప్పందం ప్రకారం ఉభయ ప్రభుత్వాలూ సమస్యను లేదా వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించవచ్చు. ఇందులోనూ యుద్ధవిరమణ అనంతరం నాల్గు నెలల్లోగా ఉభయ దేశాలకూ చెందని ముగ్గురు వ్యక్తులతో ట్రిబ్యునల్ ఏర్పాటవుతుంది.

ఈ ట్రిబ్యునల్‌లోని ఇద్దరిని ఉభయ ప్రభుత్వాలూ చెరొకరిచొప్పున నామినేట్ చేస్తాయి. మూడో వ్యక్తుడు అధ్యక్షుడుగా ఉంటాడు. అతనిని రెండు దేశాలూ కలిసి ఎంచుకుంటాయి. యీ అధ్యక్షుని గురించి రెండు దేశాలూ యుద్ధవిరమణ జరిగిన మూడునెల్లోగా ఏకాభిప్రాయానికి రాకపోతే ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి నామినేట్ చేస్తాడు.

ట్రిబ్యునల్ నిర్ణయాన్ని రెండు దేశాలూ శిరసావహించాలి; వీలున్నంత త్వరలో అమలు పరచాల్సి ఉంటుంది. ఈ ట్రిబ్యునల్ తీర్పును అమలు పరచడములో ఏమయినా ఇబ్బందు లెదురయితే మళ్ళీ వాటిని ట్రిబ్యునల్‌కు పంపుతారు. కాబట్టి తీర్పు అంశాలన్నీ పూర్తిగా అమలు జరుపబడే వరకూ ట్రిబ్యునల్ అస్తిత్వంలో ఉంటుంది.

నేడీఒప్పందం మీద ఢిల్లీలోనూ కరాచీలోనూ ఒకేసారి సంతకాలు జరిగాయి. ఢిల్లీలో ఈ కార్యక్రమం విదేశాంగ శాఖలోని సమావేశ మందిరంలో జరిగింది. క్యాబినెట్ కార్యదర్శి శ్రీ ధర్మవీర్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా కూడా హాజరయినారు.

అప్రతిష్ఠాకరం: జనసంఘ వ్యాఖ్య

కచ్ బాడవ ప్రాంతము లో కాల్పులవిరమణకోసం పాక్-భారత్‌లు ఒక ఒప్పందంపై సంతకాలు చేయనున్నారనే వార్తను పరిశీలించి చర్చించ డానికి నిన్న భారతీయ జన సంఘము వారు ఒక అత్యవసర సమావేశం జరిపారు. ఈ సమావేశం ముగిసిన తరువాత సంఘ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన చేస్తూ కాల్పుల విరమణ ఒప్పందముకు సంబంధించిన ప్రతిపాదనలు మన పార్లమెంటు యింతకు పూర్వం దురాక్రమిత ప్రాంతాన్ని విముక్త పరచాలని చేసిన పవిత్ర ప్రతిజ్ఞకు విరుద్ధముగా వున్నాయని మన కచ్ ప్రాంతపు హక్కులను మనం వదులు కొన్నట్టు దీనితో స్పష్ట మవుతున్నదని విమర్శించారు.

ఈ సమావేశానికి భారతీయ జన సంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, యం. పి; శ్రీ ఎ. బి. వాజపేయి, కార్యదర్శులు శ్రీ సుందర్‌సింగ్ భండారి, శ్రీ కాంరాజ్ మధోక్ హాజరయ్యారు.

కచ్ బాడువ ప్రాంతము లో కాల్పుల విరమణపట్ల జరిగే ఆవ్రతిష్ఠాకరమైన ఒప్పందం జరుగకుండా తోక్కం కలుగ జేసు కోవలసిందని ప్రస్తుతం పైదారి బాదులో వున్న రాష్ట్రపతికి పెలిగ్రామ్‌ద్వారా అర్జీరు పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎ. బి. వాజపేయి, ప్రకాశవీర్ శాస్త్రి, రామసేవక్ యాదవ్, యు. యమ్. త్రివేది, ఆర్. వి. జడే, త్రిదిప్ కుమార్ చౌదరి సంయుక్తంగా కోరారు.

యు. పి. సరిహద్దు ప్రాంతాల్లో ముఖ్య మంత్రి పర్యటన

ప్రజలుధైర్యంతో ఉన్నారని వివరణ

లక్నో, జూన్ 30

ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రిణి శ్రీమతి సుచేతాకృపలాని రాష్ట్ర సరిహద్దుప్రదేశాల్లో విస్తృత పర్యటన జరిపి నేడు లక్నోకు తిరిగివచ్చింది.

సరిహద్దుల్లో భద్రత లేకపోవడమంటూ ఏమీలేదని ప్రజల్లో ధైర్య విశ్వాసాలుకూడా బాగా ఉన్నాయనీ ఆమె తెలియజేశారు.

సరిహద్దుల్లో ప్రజలు తాను స్వయముగా కలిశానని వారు ధైర్యముగా సాహసదృష్టితో ఏ పరిస్థితినైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నారనీ ఆమె అన్నారు.

సరిహద్దుల్లో రోడ్ల అభివృద్ధి కార్యక్రమం చాలా ప్రగతి చెందిందనీ అక్కడ సప్లయిలుచేరవేసేందుకు ఇప్పుడేమీ ఆటంకాలు లేవనీ కొండజాతుల వారు ఉద్యానవనాలు పెంచడంలోను గొర్రెల పెంపకంలోను ఇతర వృత్తుల్లోను నిమగ్నమై ఉన్నారనీ శ్రీమతి కృపలానీ తెలిపారు.

సరిహద్దుల్లో సైనా సేనల కేంద్రీకరణ అధికమైనదా అని ప్రశ్నించగా ఆమె మునుపటి వలెనే ఉన్నదన్నారు.

రాష్ట్రంలో కేంద్ర విద్యా కమిషన్ సమాలోచనలు

హైదరాబాద్, జూన్ 30

విద్యారంగంలోని అన్నిదశలలోను ఒక జాతీయ విధానాన్ని సూచించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యాసంఘంవారు నేడు ఆంధ్రప్రదేశ్‌లో తమ పని ప్రారంభించారు.

ఈ విద్యాసంఘానికి యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ అధ్యక్షుడు డా॥ డి.ఎస్. కొఠారీ అధ్యక్షుడు. ఈ కమిషన్ ఇప్పటికి నాగ రాష్ట్రంతో సహా 9 రాష్ట్రాలలో పని పూర్తి చేసింది.

ఈ విద్యాసంఘం హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీని, కేంద్ర ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్‌ను అనేకపాఠశాలలను, కాలేజీల్ని సందర్శించింది.

రాష్ట్ర శాసన సభ్యులతో కూడా ఈ కమిషన్ సభ్యులు మాట్లాడుతారు. రేపు వీరు గవర్నరును కలుస్తారు.

రాష్ట్రంలోని అన్ని టీచర్ల సంస్థల ప్రతినిధుల్ని, ప్రిన్సిపాల్స్‌ను, ఇంజనీరింగ్ ప్రొఫెసర్లను, సాంకేతిక పారిశ్రామిక శిక్షణ సంస్థల అధిపతులను డా॥ కొఠారి కమిషన్ కలుస్తుంది. స్థానిక విద్యాసంస్థల పాలకవర్గ ప్రతినిధులను, యూనివర్సిటీ స్థాయి లో విద్యార్థుల ప్రతినిధులను కూడా ఈ కమిషన్ కలుస్తుంది.

ఈ కమిషన్ రెండుగాచీలి కొందరు సభ్యులు వరంగల్, మరికొందరు విశాఖపట్నం వెళ్ళివచ్చారు. నేడే వీరు తిరిగి నగరానికి వచ్చారు. మూడో వర్గం హైదరాబాద్‌లోనే పని ప్రారంభించింది. ఈ మూడు వర్గాలూ కలిసి చివరకు సంయుక్తంగా సమావేశమై తమ తమ కృషిని సమీక్షిస్తాయి.

ఈ విద్యా కమిషన్ హైదరాబాద్ నుండి జులై 8 న ప్రయాణమై వెళ్ళుతుంది. డా॥ కొఠారి, శ్రీ వి.ఎస్. ఝూలు 2 వ తేదీన ఇక్కడికి వస్తారు. ఈ కమిషన్‌లో శ్రీయుతులు ఎం.ఎ. మాధూర్, టి. పి. జాయక్, ఎ.ఆర్. దావూద్, సలహాదారు డేనియర్ ఉన్నారు.

హిందీ బోర్డుమీద తుపాకి కాల్పులు

ఒక మాజీ కానిస్టేబిల్‌కు వివిధ శిక్షలు

బెంగళ్ళూరు, జూన్ 30

ఇక్కడికి సమీపానగల మధురాంతకమువద్ద ఒకపోస్టాఫీసుపైఉన్న హిందీ బోర్డుమీద గత ఫిబ్రవరి 1 నాడు తన తుపాకీతో కాల్పులు జరిపిన ఒక మాజీ పోలీసు కానిస్టేబుల్‌కు బెంగళ్ళూరు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వివిధ నేరాలు సెక్షన్ల ప్రకారం శిక్షలు విధించారు.

పురిశిక్షామణి అను ఆ కానిస్టేబుల్ సెంట్రీ డ్యూటీలో ఉన్నాడు. ఫిబ్రవరి 1న అతడు రాత్రి 9-25లకు తన డ్యూటీ వదిలివెళ్ళి మధురాంతకం పోస్టాఫీసుమీదగల హిందీ బోర్డుమీద కనిగా తుపాకి కాల్పులు జరిపాడు.

అర్థిక శాఖకు ఉన్న కార్లు మాటేమిటి?

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని ఎదురు ప్రశ్న

హైదరాబాద్, జూన్ 30

"కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ అధీనములో ఉన్న కార్లసంఖ్య ఎంతో చెప్పమంటారా?" అని నేడు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా పత్రికా విలేఖరులతో ఛలోక్తిగా అన్నారు. ఈ మధ్య కేంద్రార్థికమంత్రి ప్లానింగ్‌కమిషనులో గుమస్తాలసంఖ్య చాలా అధికంగా ఉందని శాసించిన రిమార్కును విలేఖరులు ప్రస్తావించగా శ్రీ అశోక్ మెహతా ఈ మాట అన్నారు.

రేణిగుంట - తిరుపతి రైల్వే లైను

బ్రాడ్ గేజిగా మార్చాలని తీర్మానం

తిరుపతి, జూన్ 30

రేణిగుంట నుండి తిరుపతి వరకూగల మీటర్ గేజిలైనును బ్రాడ్ గేజిగా మార్చి ప్రయాణీకులకు ఇతోధికంగా సౌకర్యకరంగా రైలే సర్వీసును నిర్వహించాల్సిందిగా గత శుక్రవారము నాడు ఇక్కడ సమావేశమై తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. రేణిగుంట- తిరుపతి, చంద్రగిరుల్లో వసూలు చేయబడే యాత్రికి పన్నుల నుండి మున్సిపాల్టీకి ఇస్తున్న 70 శాతం వాటా అలాగే ఉంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కూడా తీర్మానించబడింది. ఈ వాటాను 60 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం ఈమధ్య ప్రతిపాదించి ఉంది.

1980 వరకు పెక్కు రంగాలలో స్వయంసమృద్ధత

ప్లానింగ్‌కమిషన్ ఉపాధ్యక్షులు అశోక్ మెహతా ఆశాభావం

హైదరాబాదు, జూన్ 30

1980 వరకల్లా మనదేశంలోని అన్ని రకుల నీరు వినియోగంలోనికి తేబడుతుందని మైనర్ మేజరు ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద 120 మిలియన్ ఎకరాల భూమి సేద్యంలోనికి రాగలదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా నేడు ప్రకటించారు.

1975-76 వరకల్లా భారతదేశంలో మూడింట రెండువంతులకు విద్యుచ్ఛక్తిని ఇవ్వవచ్చునని. 1981 వరకు పూర్తి దేశానికి విద్యుత్ సౌకర్యాన్ని కలిగింపవచ్చునని నేటి సాయంత్రం ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ వీరు తెలిపారు. మూడవ ప్రణాళికాంతానికి రవాణా సామగ్రి విషయంలోను వాల్గవ ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి సామగ్రి విషయంలోను మనం స్వయం ఆధారితంకావచ్చన్నారు వీరు

ఐదవ ప్రణాళికాంతానికి వివిధ పారిశ్రామిక సామగ్రి మనదేశంలోనే ఉత్పత్తి అయి ఇతర దేశాలపై ఆధారపడడం తగ్గుతుంది.

1980 వరకు పాశ్చాత్య దేశాలలో వలె ప్రాతిపదిక సాంఘిక భద్రతల కొన్నింటికి సమకూర్చవచ్చని 1937 వరకు జాతీయాదాయాన్ని 281 శాతం పెట్టుబడులలో పెట్టవచ్చని మెహతా తెలిపారు.

మన మొదటి ప్రణాళిక సమగ్రమైన రూపంలో ప్రణాళికే కాదని అది దేశంముందు కొన్ని నిర్దిష్ట కార్యక్రమాల ఉంచినదని రెండవ ప్రణాళిక నుండి ప్లానింగ్ ప్రారంభమయినదన్నారు. ప్రస్తుతం మనదేశం ఆర్థిక అభివృద్ధికై ప్రాతిపదికను సృష్టించుకోగల్గిందని ఇకనుండి తగుపెట్టుబడుల ద్వారా ఫలితాలను పొందవచ్చని ఆశించారు.

మనకుగల సాధన సంపత్తిని కాగుగా వినియోగించుకోవాలని మెహతా సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబిదలీఖాన్ తొలుత అశోక్ మెహతాకు స్వాగతం చెప్పారు.

మద్రాసు రాష్ట్ర ఉద్యోగులకు కరువుభత్యం హెచ్చింపు

మద్రాస్, జూన్ 30

పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక సంస్థల ఉద్యోగులతో సహా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి మద్రాసు ప్రభుత్వం కరువుభత్యాన్ని హెచ్చించింది. కరువు భత్యంలో రు. 5 నుండి రు. 20వరకు చేయబడిన ఈ హెచ్చింపు జులై మొదటి తేదీనుండి అమలులోనికి వస్తుంది. ఈ హెచ్చింపు వల్ల వేతనాల బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వ సాలీనా భారం రు-8.4 కోట్లు పెరుగగలదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ బి. కాం 1 సంవత్సరం (న్యూ) బి. టెక్ 1,2,3 సం. లు (కొత్త పాత) ఆర్కిటెక్చర్ ఫెంచి డిప్లొమా, ఆర్కిటెక్చర్ ఫెంచి (సీ)డిప్లొమా ఫలితాలు జులై 2 వార్తా పత్రికలలో ప్రచురింపబడుతాయి.

డా॥ కె.ఎల్. రావు, కోసిగిన్ సమాలోచనలు

మాస్కో, జూన్ 30

భారతదేశం వేగవంతంగా పారిశ్రామికీకరింపబడేందుకుగాను రష్యాఆర్థిక సహాయాన్ని, సాంకేతిక సహాయాన్ని అందజేయడానికి నిర్ధారించుకున్నట్లు రష్యాప్రధాని కోసిగిన్ నిన్నఅన్నారు

భారత దేశంలో సత్వరం విద్యుదుత్పాదన అభివృద్ధి చెందాలని తాను ఆతురతపడుతున్నట్లు అతడు పేర్కొన్నాడు.

నిన్న క్రెమిలిన్ భవనంలో భారత ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డా॥ కె. ఎల్. రావు రష్యా ప్రధాని కోసిగిన్‌ను కలిసినప్పుడు రష్యా నిర్మాణాన్ని ఆయన తిరిగి వెల్లడించాడు. భారత ప్రధాని శ్రీ శాస్త్రిపట్ల తనకుగల గౌరవాదరాభిమానాన్ని కోసిగిన్ డా॥ రావుకు తెలియజరిచారు.

భారత ప్రజల సుహృద్భావ శుభాకాంక్షల్ని డా॥ రావు కోసిగిన్‌కు తెలియజరుస్తూ వాలు గో ప్రణాళికకు రష్యా ఇవ్వజూపిన సహాయానికి ధన్యవాదాలు తెలిపారు.

సుహృద్భావ స్నేహ వాతావరణములో జరిగిన డా॥ రావు-కోసిగిన్ సమావేశానికి మైసూరు, ఉత్తరప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రులు, భారత రాయబారి శ్రీ టి ఎన్. కౌల్, ఛార్జి డి అఫేర్స్ శ్రీ ఆర్. జైపాల్ హాజరయినారు.

ఖమ్మంజిల్లా ఆహార పరిస్థితి

ఖమ్మం, జూన్ 30

ఖమ్మంజిల్లా ఆహార పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని ఈజిల్లా సరఫరా అధికారి కాబుద్దీన్ తెలిపారు.

కొత్తగూడెం, భద్రాచలం, కిన్నెరసాని ప్రాజెక్టు ప్రాంతాలకు వాల్గు వేల బస్తాల బియ్యం పంపబడినవి. వర్షాలవల్ల ధాన్య సేకరణ కొంత మందకొడిగా సాగుతున్నదనివీరు తెలిపారు.

ఆర్థికాభివృద్ధి ద్వారా దేశ పటిష్ఠత

కాంగ్రెస్ వాదులు అధికముగా తోడ్పడవచ్చని శ్రీ చ్యవన్

పాట్నా, జూన్ 30

ఎట్టి దురాక్రమణ నయినా నిర్జించి భారతదేశం తన సరిహద్దుల రక్షించుకొనగలదని సైనికంగా మనం బలముగానే ఉన్నామని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

అన్ని సమస్యల మనం శాంతి యుతముగా పరిష్కరించు కోదలుస్తున్నందున బలహీనముగా ఉన్నామని తలచవలసిన పనిలేదని సదాఖత్ ఆశ్రమంలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ వీరుఅన్నారు. కచ్‌లోగాని మరేచోటగాని భారత సైన్యాలు వెనకడుగువేసి దురాక్రమణ దారులు శాలూనేలా చేయలేదన్నారు.

దేశరక్షణకు మనమే నడుంకట్టాలి కాని ఇతరుల సహాయాన్ని అర్థించడం లజ్జత కాదని మిత్రదేశాలు ఏవయినా కొంతమేరకే తోడ్పడ గలవన్నారు. దేశరక్షణ శక్తిని ఇంకా పెంపొందు కొనుటకు ఆర్థికాభివృద్ధి ప్రధానమని చ్యవన్ అన్నారు. ఆర్థికాభివృద్ధికి కాంగ్రెసు కార్యకర్తలు తోడ్పడవలాని కోరారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి శ్రీ రామ్మోహన్ బహిష్కరణ

హైదరాబాద్, జూన్ 30

హైదరాబాద్‌నగర (మితవాద) కమ్యూనిస్టు పార్టీ కార్యశీలిసభ్యుడు శ్రీ వి. రామ్మోహనరావును పార్టీ నుండి బహిష్కరించారు.

పార్టీలో విభేదాలు కల్పిస్తూ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉల్లంఘన పూర్వకమైన కార్యకలాపాలు ఆయన సాగిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్ నేడు ప్రకటించింది.

కమ్యూనిస్టుఆధీనంలోఉన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిబ్బంది యూనియన్ నగరశాఖకు శ్రీ రామ్మోహనరావు కార్యదర్శిగా ఉండేవారు. ఆ యూనియన్‌ను కూడా తన ప్రభావవాలకయి విభేదాలపాలుకావించినట్లాతనిపై ఆరోపించబడింది.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ రాజేంద్రనగర్

హైద్రాబాద్ (ఆం. ప్ర) లోని వ్యవసాయ కళాశాల ఆవరణలో తమ బ్రాంచీని (నేడు) 1-7-1965 నుండి ప్రారంభించుచున్నట్లు తెల్యజేయుచున్నారు

ఈ బ్రాంచీలో అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యవహారములు నిర్వహించబడును.

పార్లమెంటుకు ప్రధాని శ్రీ శాస్త్రి ఇచ్చిన హామీ పూర్తి

ఒప్పందం అంశాలపై అధికారప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జూన్, 30

కచ్‌నుండి పాకిస్తాన్ తన సైన్యాల ఉపసంహరించి 1965 జనవరి మొదటి తేదీనాటి పరిస్థితిని పరర్పరచినప్పుడే భారత ప్రభుత్వం పాకిస్తాన్‌తో సంప్రదింపులకు అంగీకరించగలదని ప్రధాని శాస్త్రి పార్లమెంటుకు ఇచ్చిన హామీని నేడు ఇండియా—పాకిస్తాన్‌లు సంతకం చేసిన కచ్ సరిహద్దు ఒప్పందం పూర్తిచేస్తున్నదని అధికార ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

కచ్ సరిహద్దు గూర్చి ఇండియా-పాకిస్తాన్‌లు కుదుర్చుకున్న ఒప్పందము వివరాల క్యాబినెట్ సెక్రటరీ ధర్మవీర నేడు పత్రికా ప్రతినిధులకు వివరించారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించే కచ్-సింధు అంతర్జాతీయ సరిహద్దు నుండి పాకిస్తాన్ తన సైన్యాల ఉపసంహరించుకొనాల్సి ఉంటుంది. ఇండియా తనకు అనుకూలమైన రీతిగా తన సైన్యాలను ఉపసంహరించుకొనగలదు.

కచ్ బాడువ ప్రాంతములో గస్తీ చర్యలకు పాకిస్తాన్‌కు అధికారం కలదని ఈ ఒప్పందం ద్వారా భారతదేశం ఎదుకు అంగీకరించవలసివచ్చిందని ఒకరు వేసిన ప్రశ్నకు ఈఅధికార ప్రతినిధి సమాధానమిస్తూ ఈ వివాదంలో బ్రిటన్ మధ్యవర్తిత్వాన్ని నెరపేప్పుడు పాకిస్తాన్ 1965 జనవరి మొదటితేదీకి పూర్వం ఈ బాడువ ప్రాంతములో గస్తీచర్యల జరుపుతున్నటుల తగిన ఆధారాలను అనగా రికార్డులను చూపిందని తెల్పారు. పాకిస్తాన్ గస్తీ దళాలు ఈ ప్రాంతానికి వస్తుండేవని భారత ప్రభుత్వం గమనించవలసివచ్చిందని, పాకిస్తాన్ గస్తీ చర్యల జరిపినా ఈ ప్రాంతంలో అది ఎట్టి పోలీస్ చౌకీల ఏర్పరచుకొనడానికి వీలులేదని తెల్పారు.

పాకిస్తాన్‌లోని సుక్కూర్ నుండి డింగ్‌వరకు కొంతమేర కంకర్‌కోట మీదుగా పోతుంది. ఇది దాదాపు 80 చదరపుమైళ్ల వైశాల్యముకలది. ఈ మేర ఏడారిలో పెక్కుచెలలు నీటిలో మునిగి ఉంటుంది. ఇచ్చట ఎవరు నివశించడానికి వీలుండదు. ఈ ప్రాంతం శాపలా గూడా సంవత్సరము పొడవునా చేయడానికి వీలుండదు. పశువులమేత భూమిగా దీనిని వాడుకోవచ్చు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి భారత దేశము తన సైన్యాల కచ్ భూభాగమునుండి ఖాళీచేయాలని ఎక్కడా లేదని అధికార ప్రతినిధి వివరించారు.

రేపు ఉదయం 6-30 నుండి అమలులోకి రాగల ఈ యుద్ధవిరమణ ఒప్పందం మీద భారత విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శి అజీంహుస్సేన్, ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ అర్షద్ హుస్సేన్‌లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బ్రిటిష్ హైకమీషనరు జాన్‌ఫ్రీమన్‌కూడా హాజరయినారు.

విజయ ట్యుటోరియల్ కాలేజి

ఖైరతాబాద్ బస్‌స్టాండువద్ద హైదరాబాద్-4

1) H. S. C. - October 1965
2) Osmania Matric - March 1966
3) Andhra Matric - March 1966

(English & Telugu Media)

క్లాసులు జరుగుచున్నవి.

పెండ్లికన్న ముందు

పెండ్లితరువాత నైనను మీ కెట్టికారణము వల్లనైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము ను, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సఇరువబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము) బాంబల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

మేలైన కళ్ళజోళ్ళు

డాక్టర్ల నిర్ణయం ప్రకారం అత్యంత శ్రద్ధతో

అందమైన ఫ్రేములతో కళ్ళజోళ్ళు

సరసమైన ధరలకు తయారుచేయబడును

హార్డీ అండ్ కంపెని

124 మహాత్మాగాంధీరోడ్, సికిం॥ దాబాద్ ఫోన్ : 78116

గాంధీ స్మారక కారమ్ టోర్నమెంటు

సికిం॥ దాబాద్, జూన్ 30

ఇక్కడ జరుగుచున్న గాంధీస్మారక కారమ్ టోర్నమెంటులో నిన్న ముగిసిన డబుల్స్ మ్యాచుల ఫలితాలు ఈ విధంగా వున్నాయి:

ఎం. వెంకటేశం, వదూద్ (జి.ఎం.పి.)లు లింగారావు, పాన్యుల్ (పి.ఎస్.)లను ఓడించారు స్కోరు 37-16 30-1. ప్రేమ్‌చంద్, ప్రభాకర్‌రావు (సికిం॥ దాబాదు వై.ఎం.సి.ఏ.)లు విజయరంగం, పలీమ్ (జి.ఎం.పి.)లపై గెలుపొందారు. 30-30, 31-17. ఉస్మాన్ ఖాన్, మునఫ్ (కె.ఎఫ్)లు రాజలింగము కృష్ణ (జి.ఎం.పి.) లతో ఓడిపోయారు. 34-10. 27-26. కవరావు, హరినాథ్ (సి.ఆర్.బి.)లు ములాఖాయ్ వెంకటేశ్ (జి.ఎం.పి.)లను ఓడించారు. 30-20, 33-1. ఒమల్ సర్దార్ (కె.ఎఫ్.)లు పండరినాథ్, సుదర్శన్ (పి.ఎస్.)లపై విజయంపొందారు. 24-22. 29-0 దావూద్, లతీఫ్ (కె.ఎఫ్ లు ఎం.ఎస్. మూర్తి, గోవింద రావులను ఓడించారు. 30-0, 32-7.

బోలారం మాధ్యమిక పాఠశాల

విద్యార్థి సంఘ ఎన్నికలు

బోల్లారం. జూన్ 30

1965-66 సంవత్సరమునకు బోలారంలోని జిల్లాపరిషత్ బాలుర మాధ్యమిక పాఠశాల (బిఠాల్ పార్క్) విద్యార్థి సంఘ ఎన్నికలు పాఠశాల ఆవరణలో జరిగాయి.

విద్యార్థి సంఘ అధ్యక్షుడుగా కె. పి. నరేందర్ వాగ్యదర్శిగా కె. జాన్, క్రీడాసంఘ మంత్రిగా జి. పద్మారావు, ఆరోగ్య పారిశుద్ధ్యశాఖా మంత్రిగా టి. జి. సురేందర్, సాంస్కృతిక శాఖామంత్రిగా జి. నరేంద్రరెడ్డి రహస్య బేలట్ పద్ధతిలో మెజార్టీ వోట్లు పొందటంద్వారా ఎన్నికైనారు. సాహిత్య శాఖామంత్రిగా జి. చంద్రశేఖర్ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా కె.ఎస్. శంకర్ రెడ్డి బాస్కెట్ శాఖామంత్రిగా టి. రామనుజారావు పోటీలేకుండా ఎన్నికైనారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. జోసెఫ్ ఎన్నికైన విద్యార్థులను అభినందిస్తూ క్రమశిక్షణతో మెలగి, పాఠశాలా కార్యక్రమాలను వారివారి శాఖలను సమర్థతతో ఆదర్శంగా, విజయవంతంగా నిర్వహించవలసిందిగాను, ఓడిపోయిన విద్యార్థులను కూడా ద్విగుణీకృతోత్సాహముతో "స్పోర్ట్స్‌మెన్‌స్పిరిట్"తో పాఠశాలా అభివృద్ధికి తోడ్పడవలసిందిగాను హితవొసంగారు.

బాస్కెట్ బాల్ టోర్నమెంటు

హైదరాబాదు, జూన్ 30

లాలాగూడాలోని రేడ క్రైస్తవ కార్యక్షేత్ర ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆ సంస్థ మైదానాలలో జులై 3వ తేదీ నుంచి బహిరంగ బాస్కెట్ బాల్ టోర్నమెంటు జరుగుతుంది. ఎంట్రీలను జులై మొదటి తేదీవరకు స్వీకరిస్తారు.

ఆంధ్ర విశ్వావసు సం॥
ఆషాఢ శుద్ధ తదియ తా॥ 11-27
పుష్యమి ప 2-27
రాత్ర 1-53 మొ॥ 3-19 వరకు
[శాలివాహనశకము: 10-4-1887]
1-7-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

1 జులై 1965 గురువారం

విదేశాలలో మన శాస్త్రజ్ఞులు

—o—

విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి, విదేశాలలోనే స్థిరపడి పోదలచుకుంటున్న వేలాది భారతీయ శాస్త్రజ్ఞులను స్వదేశ సేవకు ఆకర్షించడానికి శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సమితి (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్) 1959 వ సంవత్సరంలో ప్రారంభించిన పథకము సత్ఫలితాలను యిచ్చుచున్నట్లు యిటీవల ప్రకటితమైన అంకెలవలన స్పష్టమగుచున్నది. భారతీయ శాస్త్రజ్ఞులకు, ప్రత్యేకించి విదేశాలలో విద్య నభ్యసించుచున్నవారికి, ఉద్యోగావకాశాలను కల్పించు ఉద్దేశ్యముతో 1959 వ సంవత్సరములో "సైంటిస్టు పూల్"ను శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సమితి ప్రారంభించినది. అప్పటి నుండి యిప్పటి వరకు అనగా 1959 వ సంవత్సరము నుండి నేటి వరకు మొత్తము 8,448 మంది శాస్త్రజ్ఞులను శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సమితి "సైంటిస్టు పూల్" కొరకు యెంపిక చేసినట్లు, యిందులో యిప్పటికి 460 మంది "పూల్"లో ప్రవేశము తీసుకొనినట్లు, మిగతావారు విదేశాలలో ఉన్నత విద్య పూర్తి అయిన తరువాత ప్రవేశించనున్నట్లు తెలియుచున్నది.

"సైంటిస్టు పూల్" కొరకు శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సమితి యెంపిక చేసిన శాస్త్రజ్ఞులను శాశ్వాలికముగా కాంత వేతనముతో విశ్వ విద్యాలయాలు, పరిశోధనాగారాలు, పరిశ్రమాగారాలు, వైద్యశాలలువంటి సంస్థలకు అనుబంధించుట జరుగుచున్నది. "సైంటిస్టు పూల్"కు యెంపిక చేయబడిన శాస్త్రజ్ఞులకు శాశ్వాలికముగా ఉద్యోగము యిచ్చుచున్న యిటువంటి సంస్థలు ప్రస్తుతము రెండు నూర్లకు మించి ఉన్నట్లు తెలియుచున్నది; యిప్పుడు ఆరు నూర్లమంది శాస్త్రజ్ఞులు యిటువంటి సంస్థలకు అనుబంధించబడి ఉన్నట్లు యిటీవల ప్రకటితమైన అంకెలు తెలుపుచున్నవి. అంతేగాక గడచిన అయిదు సంవత్సరాల కాలములో అంటే, సైంటిస్టు పూల్ ప్రారంభించబడిన తరువాత 1600 మంది శాస్త్రజ్ఞులకు స్వదేశములోనే శాశ్వతమైన ఉద్యోగాలు లభించినవనిగూడ యీ అంకెలు విశదము చేయుచున్నవి.

మొత్తముమీద భారతీయ శాస్త్రజ్ఞులను విదేశాల నుండి స్వదేశానికి ఆకర్షించడానికి శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనసమితి జరుపుచున్న కృషి రోజురోజుకు ఫలవంత మగుచున్నది; యిందుకు నిదర్శనముగా "సైంటిస్టుపూల్" లో అధికమగుచున్న అభ్యర్థుల సంఖ్యను, శాశ్వతముగా మనదేశములోనే స్థిరపడిపోవుచున్న వారి సంఖ్యను ఉదహరించ వచ్చును. అయితే కొంతమంది శాస్త్రజ్ఞులకు "సైంటిస్టుపూల్" ఉద్యోగాలు సంతృప్తిని కలిగించడములేదు; కొంతకాలము యిక్కడ పనిచేసిన తరువాత విదేశాలలో యిక్కడికంటె మంచి వేతనాలు, పరిశోధనావకాశాలు ఉన్నవను కారణముతో దాదాపు అరువది మంది శాస్త్రజ్ఞులు తిరిగి స్వదేశాన్ని విడిచి వెళ్ళినారట! ప్రభుత్వము వద్ద ఉన్న వివరాల ప్రకారము పదకొండు వేల మందికంటె యెక్కువ భారతీయ శాస్త్రజ్ఞులు విదేశాలలో పని చేయుచున్నారు; ప్రభుత్వము లెక్కకు రాని వారు గూడ యింకను చాలమంది ఉన్నారు. వేలాది భారతీయ శాస్త్రజ్ఞులు విదేశాలలో పని చేయడము సంతోషకరమైన సంగతికాదు; ఆకర్షవంతమైన వేతనాలను యిచ్చి, ఉన్నతమైన పరిశోధనా సౌకర్యాలను కల్పించి భారత ప్రభుత్వము మన శాస్త్రజ్ఞులను మన దేశానికి రప్పించడానికి గట్టి ప్రయత్నాలను జరుపవలసి యుండును; అయితే విదేశాలలో ఉన్న భారతీయ శాస్త్రజ్ఞులు, విద్యార్థులు కేవలము వేతనాలకే ప్రాధాన్యము నీయక, విదేశీ పరిశోధనా సౌకర్యాలతో మన సౌకర్యాలను పోల్చక, కొంత దేశాభిమానమును గూడ ప్రదర్శించడము చాల అవసరము.

—....

ఖమ్మారిజిల్లాలో బస్సు రూట్లు జాతీయకరణ

జులై 1 నుండి 24 బస్సులనిర్వహణ

బెంగుళూర్, జూన్ 30

జులై 1వ తేదీనుండి మైసూరు రాష్ట్రంలోని ఖమ్మారిజిల్లాలో రోడ్డురవాణా జాతీయం చేయబడుతున్నది. ఆరోజునుండి రోడ్డురవాణాసంస్థ 124 బస్సుల్ని నడుపుతుంది.

సమీప ప్రదేశాలకుకూడా బస్సు సర్వీసులేర్పాటవుతాయి. ఖమ్మారి నుండి రాయచూర్‌కు, హోస్పేటనుండి బెంగుళూరుకు రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులుకూడా నడుస్తాయి.

ఖమ్మారిలో రేపు మైసూరురవాణా మంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ ఆర్.టి.సి భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

—.—

స్కూటర్లకొనుగోలు

నిబంధనల మార్పు

న్యూఢిల్లీ, జూన్ 30

స్కూటర్లు, మోటారు సైకిళ్ళు మోటార్లు ఇతర వర్తక సంబంధమైన వాహనములను కొనుటకు రిజిస్టరు చేయదలచుకొన్నవారు వారి దరఖాస్తులతో పాటు, ఇంతకు పూర్వము వరకు బ్యాంకు గ్యారంటి కాక ఒక పోస్టాఫీసులో సెక్యూరిటీ డిపాజిట్టు అకౌంటు తెరిచినట్లుగా ఋజువు చూపించవలెనని, ఇంతకు పూర్వమే రిజిస్టరు చేసికొన్నవారు 60 రోజులలోగా సెక్యూరిటీ డబ్బును ఒక పోస్టాఫీసులో డిపాజిట్టు చేసి, దానిని అమ్మకపుదారునికి కాకట్టు పెట్టవలెనని కేంద్ర ప్రభుత్వము నిన్నటి దినము పునర్విమర్శనా ఉప్పందముల స్వరూపమును ప్రకటించారు.

ఇంతకు పూర్వము వరకే పోస్టాఫీసు నందు డిపాజిట్టు చేయవలసిన ద్రవ్యము స్కూటర్లు, మోటారు సైకిళ్ళకు 250 రూపాయలు, మోటారు కార్లకు 2000 రూపాయలు, 4 చక్రముల వర్తక సంబంధమైన వాహనములకు 2000 రూపాయలు, మూడుచక్రముల చెంబో వర్తక వాహనములకు 1000 రూపాయలు, మరివిధమయిన మూడు చక్రముల వర్తక వాహనములకు 500 రూపాయలని ప్రకటింపబడింది.

—.—

ప్రముఖ వైద్యుడు శ్రీ బాలప్ప మృతి

మహబూబ్‌నగర్, జూన్ 30

మహబూబ్‌నగరంలో ప్రముఖ వైద్యుడైన శ్రీ కప్ప బాలప్ప (వయస్సు 55) జూన్ 25వ తేదీ సాయంకాలం స్వర్గస్థులైనారు. ఆయన పదిహేనుదినముల క్రిందటి నుండి కాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉన్నారు.

బి.ఏ., బి.ఎస్సి (న్యూ) ఎం.ఏ (ప్రి), ఎం.ఎస్సి(ప్రి) ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ కొత్త రెగ్యులేషన్స్ బి. ఏ. ఫస్టు ఇయర్, బి. ఎస్సి. ఫస్టు ఇయర్, ఎం. ఏ. ప్రివియస్ అరబిక్, సంస్కృతం, లింగ్విస్టిక్స్, మరాఠీ, ఉర్దూ ఆలజీ. ఎం. ఏ. ఫయినల్ హిందీ, ఎం.ఎస్సి. ఫయినల్ అస్ట్రానమీ పరీక్షల ఫలితాలు దిగువ ఇవ్వబడుతున్నాయి:

బి. ఏ.

ప్యాసైనవారు: 5 18 20 22 25 28 32 36 38 42 44 45 48 50 53 54 59 60 62 63 66 68 69 73 74 76 77 80 84 93 95 99 104 6 7 10 17 23 29 30 37 38 39 40 42 50 57 58 68 75 201 10 12 28 29 33 41 42 46 50 57 67 69 70 71 86 94 95 307 8 9 16 18 19 20 21 30 32 33 37 38 41 43 47 54 59 60 62 69 80 83 86 89 91 92 96 97 98 416 17 18 19 22 23 25 26 27 28 30 31 32 36 37 38 43 47 51 53 58 59 62 68 69 70 75 76 80 83 84 85 86 88 90 92 93 96 97 98 99 500 1 3 4 5 6 9 12 14 15 23 26 27 29 30 31 34 35 37 39 41 42 43 44 45 46 48 49 50 51 52 53 55 56 57 58 59 64 69 70 71 72 74 75 78 86 89 92 95 600 1 4 5 6 7 8 11 12 15 16 18 23 24 25 28 29 30 31 33 40 42 47 52 55 59 64 65 66 67 69 70 71 72 73 74 75 76 77 83 93 94 95 98 99 700 1 2 3 4 8 9 10 13 15 16 17 20 24 25 34 35 37 38 39 41 43 44 45 46 47 48 49 50 51 54 55 56 57 58 59 60 64 66 69 70 72 73 75 77 80 81 85 89 90 91 92 96 99 800 . 2 3 4 5 9 10 11 23 25 26 27 29 34 53 54 57 59 60 68 69 70 71 74 74 82 86 88 91 99 900 1 6 7 8 9 10 17 20 21 22 25 27 29 31 33 34 35 36 41 42 49 56 65 66 68 72 74 75 83 84 86 90 93 94 96 98 99 1011 14 17 18 19 20 21 22 23 24 53 54 55 56 60 61 65 67 68 70 73 74 77 85 86 87 88 89 90 93 94 96 98 99 1101 3 4 5 8 10 14 20 22 23 25 27 29 30 31 32 33 37 58 61 66 71 72 74 79 80 81 85 1200 2 4 5 7 16 24 26 27 32 33 35 41 42 45 46 57 59 60 61 62 69 72 73 74 76 84 85 86 87 88 89 90 93 96 99 1300 3 4 6 7 8 9 10 13 14 16 17 19 23 27 32 33 35 37 38 40 41 42 44 47 48 49 56 58 59 60 61 67 69 70 78 82 84 85 87 88 89 91 92 93 98 1400 5 6 8 9 12 13 14 15 18 19 20 25 26 50 59 62 67 84 91 92 93 94 97 98 1507 12 16 17 34 36 46 50 51 52 54 57 62 63 66 67 68 71 77 79 81 87 95 97 1610 11 19 24 29 35 36 39 42 44 47 49 50 52 53 57 60 66 73 77 78 81 82 83 84 87 95 1706 15 27 37 46 47 50 53 72.

బి. ఏ స్పెషల్ కోర్సులకు చదువర్తులైన అభ్యర్థులు: 45 48 50 76 77 80 137 39 40 42 58 241 42 69 307 8 9 18 19 20 33 37 62 69 89 97 98 416 22 26 27 28 30 31 32 36 37 38 53 58 59 75 76 80 84 85 90 92 501 3 4 5 6 12 14 15 27 29 30 31 41 44 46 48 49 50 51 52 55 57 58 59 64 69 74 78 600 1 7 8 11 23 30 47 52 65 67 69 70 71 73 74 77 700 1 4 13 25 34 89 41 43 44 45 47 49 50 55 56 57 58 59 64 66 72 77 81 90 91 96 99 802 3 25 26 34 53 54 57 59 71 88 910 17 20 33 74 86 1011 17 20 21 22 23 24 53 55 56 68 70 73 74 88 89 98 99 1103 4 25 27 32 33 72 79 80 1205 16 32 45 46 88 89 90 1300 3 4 6 7 8 9 10 16 35 37 56 59 67 82 84 1406 67 84 91 92 93 98 1557 68 97 1610 47 57.

బి. ఎస్సి.

1802 6 8 9 10 11 13 15 17 18 19 22 26 27 32 33 34 38 39 40 42 43 45 46 48 49 50 52 53 54 55 56 59 60 61 62 63 64 65 66 67 68 71 72 73 74 76 80 81 82 86 88 89 94 95 1900 3 5 6 9 12 13 15 16 18 19 22 23 25 26 27 29 32 33 36 37 39 42 46 52 54 60 63 64 66 68 69 70 71 72 73 74 77 79 82 86 87 88 90 91 92 93 99 2001 5 11 12 13 16 20 21 22 23 32 34 42 44 54 55 56 57 58 59 62 63 64 67 68 72 79 86 95 96 2101 6 16 21 24 25 28 29 30 34 38 39 40 42 43 47 48 53 57 58 59 62 68 69 70 72 73 74 75 76 77 78 84 86 88 93 97 98 99 2201 2 3 6 7 9 10 12 13 14 15 21 26 27 28 31 35 36 60 61 66 72 76 84 85 86 94 95 96 97 98 2300 1 2 14 16 32 33 37 38 40 42 44 48 58 59 62 63 64 66 68 72 81 82 83 84 85 87 2401 3 4 9 13 15 17 19 24 28 29 32 38 39 40 42 44 45 48 49 51 52 53 54 56 57 58 59 61 62 67 69 70 71 75 79 80 84 86 87 88 89 90 91 94 95 2503 18 23 26 27 30 31 32 34 35 37 45 46 48 49 50 51 52 53 55 56 57 59 60 64 65 67 69 70 71 72 74 76 77 78 79 80 81 82 83 84 85 87 88 90 91 92 93 94 96 97 2601 3 4 5 7 8 9 11 12 13 14 15 18 20 21 22 23 27 31 37 38 39 42 43 46 50 52 55 56 75 76 78 80 84 85 87 88 89 92 93 94 95 97 99 2702 8 9 11 18 19 20 28 29 30 32 33 34 36 39 41 43 45 47 38 49 50 52 53 54 56 57 58 59 60 64 69 71 72 73 75 76 77 80 83 84 85 86 87 89 91 96 97 2801 2 3 8 9 15 17 20 21 23 24 25 26 27 29 33 34 35 36 37 38 39 40 41 42 43 44 46 47 48 49 50 57 58 60 69 71 72 75 76 77 80 83 85 86 87 89 91 96 2801 2 3 15 21 25 26 27 34 35 38 39 41 42 43 49 50 52 53 54 55 56 57 58 59 60 61 62 63 72 87 2919 39 61 71 75 87 94 3005 12 22 32 36 53 68 74 76 94 96 97 3107 12 14 30 36 70 72 73 77 79 82 83 91 93 3207 10 19 21 26 28 37 40 53 54 56 58 61 62 69 92 93 3300 11 12 14 15 38 63 64 3412 16 21 26 42 43 45 46 49 50 55 58 64 65 71 74 76 79 81 84 85 92 94 3502 18 20 36 42 46 51 52 53 54 61 62 63 64 70 72 76 84 92 95 3623 28 36 45 73 88 91 3701 3 14 41 59 61 81 85 99 3810 27 36 37 45 72 79 84 94 3901 7 14 19 20 23 28 34 43 45 54 57 64 76 93 4010 12 23 25 29 33 36 39 50 51 62 71 76 4112 14 16 21 24 29 64 66 72 77 94 96 4206 11 13 18 37 [illegible] 49 54 58 60 69 74 79 85 86 88 93 95 4303 5416 23 24 25 32 36 41 50 52 54 56 58 62 72.

ఎం. ఏ

ప్రివియస్ అరబిక్

11 12 13 14.

సంస్కృతం

1 2 3 4 5 8 9 10.

లింగ్విస్టిక్స్

266 68 70 71

మరాఠీ

256 57 58 60 62.

ఉర్దూ ఆలజీ

51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 69 70 71 72 73 64 75 76 77 78 79 80 81.

ఫైనల్ హిందీ

ప్రథమ శ్రేణి మెరిట్ వారిగా 671 జగన్నాథ్, 661 నిర్మల్ దేవి, 664 మన్సారాం.

ద్వితీయ శ్రేణి: 658 59 62 63 67 72 74 79 80 81 83

తృతీయ శ్రేణి: 686 తర్వాత ప్రకటింపబడువారు 660 68 69 70 73 75 87/ఎ.

ఎం. ఎస్సి ఫైనల్ అస్ట్రానమీ

ప్రథమ శ్రేణి మెరిట్ వారిగా 337 ఆర్. రాజామోహన్, 336 పి. వి. సుబ్రహ్మణ్యం, 338 దయాప్రకాశ్ గిల్డా, 335 ఎస్. రామేశ్వరరావు, తృతీయ శ్రేణి: 334.

—.—

జర్నె, జూన్ 30

ఇక్కడి కమ్యూనిస్టులైన రాయబార కార్యాలయ సిబ్బందితో అక్రమ రాజకీయ సంబంధాలు కల్గి ఉన్నారని స్విట్జర్‌ల్యాండ్ అధికారు ప్రెంచిపౌరులతో దేశంనుండి బహిష్కరిస్తున్నటులు వీరు ప్రకటించింది.

రాష్ట్రభాషగా సంస్కృతం: సౌకర్యాలు

రాష్ట్రపతివద్దకు విద్యావేత్తల రాయబారం

హైదరాబాద్, జూన్ 30

ప్రొఫెసరు వెంకట రంగయ్య, సర్వశ్రీ తెన్నేటి విశ్వనాథం, నీలం రాజు వెంకటశేషయ్య, మాధవ రామశర్మ, యస్. టి. వరదాచారి, ప్రొఫెసరు ఆర్వేంద్రనాథ్ శర్మ, ప్రొఫెసరు దివాకర్ల వేంకటావధాని, శ్రీ కె. లక్ష్మణశాస్త్రి, శ్రీ యం. ఆనందం ప్రభృతులుకల ప్రతినిధి బృందమొకటి రాష్ట్రపతిని సందర్శించి వ్యావహారిక విషయమైన ఒకవిజ్ఞప్తిని వారికి అందజేశారు. మనదేశపు వ్యావహారిక భాషగా సంస్కృతమును ఎన్నుకొనిన వ్యావహారిక భాషా సమస్య అన్ని ప్రాంతముల వారికి ఆమోదకరముగా ఉండునని విజ్ఞప్తిచేశారు.

మరియు దేశమునంతయు చికాకు పరచుచున్న ఈసమస్య పరిష్కారమునకు సంస్కృత భాషను వ్యావహారిక భాషగా చేయుటకన్న గత్యంతరము లేదని వారన్నారు. ఈభాష అన్ని భాషలకన్న మిన్నగా అభివృద్ధి పొందిన భాషయని, ఇది చాల సమృద్ధమైనదని. ఏఅభిప్రాయమైనను నిశితముగా తెలుపుటకు అనుకూలమైనదియే కాక అన్ని ప్రాంతీయ భాషలలో మిశ్రితమైయున్నది. కాంట్టి ధర్మ, అర్థ, కామ, శాస్త్రములు, జ్యోతిషము ఔషధశాస్త్రము మొదలగునవి అన్నియు ఈభాష యందే వ్రాయబడియున్నవి. ఈభాష నభివృద్ధి పరచుటకు ఇంకను అవకాశములున్నవి. ఇది ఏకక ప్రాంతమునకు చెందిన భాషకాదు. భారతదేశమంతటికి చెందినది. కాంట్టి ఒక ప్రాంతము వారికి అనుకూలము, మరియొక ప్రాంతమువారికి అనుకూలముగా పరిగణింప బడనేరదు. ప్రాంతీయ భాషలన్నియు దీనినుండి ఉద్భవించినవిగానో, దీనివలన సంపత్కరమైనవిగానో ఉన్నందున ఇది అన్ని ప్రాంతీయ భాషలకు సులభముగా సంబంధములు కలుగజేయ గలదు. ఇంగ్లీషు పరిశోధక సంస్కృత భాష పురాతన కాలమునుండి మన దేశభాషగాఉన్నందున మన దేశ వాగరికత సాంస్కృతి దీనిలో మిశ్రితమై ఉన్నది. కాంట్టిఇది మన వైదిక అధ్యాత్మిక అవసరములకు కాగుగా ఉపయోగపడును. ఇది మన దేశ సాంప్రదాయ అభిప్రాయములను వెల్లడించుటకు తగువైన భాష కాన, మన స్వాతంత్ర్యాభివృద్ధికి కూడ అనుగుణ్యముగా యుండును. కాంట్టి స్వతంత్ర భారత దేశమునకు సంస్కృతము వ్యావహారిక భాషగా ఉండుట సమంజసమని ఈ బృందమువారు పేర్కొన్నారు.

రాష్ట్రపతి వారి విన్నపములు సావధాన చిత్తముతో పరిగ్రహించి వారితో తన పరిశీలన సూచనగా ఎన్నటికైనా సరళ సంస్కృత భాష ప్రస్తుతమున్న కఠిన హిందీ భాషకన్న మేలుగా పరిణమించగలదని అన్నారు. కాని తుదిసమస్యా విషయములో తగినంత ప్రజాభిప్రాయము కలిగిన గాని ప్రభుత్వము తుదివిషయమైతగు నిర్ణయ వహించదని రాష్ట్రపతి అన్నారు.

....

రియోడిజనేరియో 400వ వార్షికోత్సవం

అంతర్జాతీయసుందరి ఎన్నిక కూడా

రియోడిజనేరియో, జూన్ 30

రియోడిజనేరియోలో యీ రాత్రి నగర 400వ వార్షికోత్సవం జరుగుతున్నది. ఈ ఉత్సవంలో పాల్గొని అంతర్జాతీయసుందరి బిరుదును పొందడానికిగాను పోటీలో నిలిచేందుకు భారత సుందరితోపాటు 20 దేశాలనుండి సుందరులు ఇక్కడికి చేరారు.

1964లో ప్రపంచసుందరిగా ఎన్నికైన జపాన్‌సుందరి కిరియాకీసాఫ్ ఈరాత్రి ఎన్నికయ్యే అంతర్జాతీయ సుందరికి కిరీటం అలంకరిస్తుంది.

—.—

కేంద్ర డిప్యూటీ మంత్రి హైదరాబాదు రాక

కేంద్ర రవాణా డిప్యూటీ మంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ 30 వ తేదీ ఉదయం 9 గంటలకు బొంబాయి నుండి విమానంలో హైదరాబాదుకు వచ్చారు. జూలై 6వ తేదీన తిరిగి వెళ్ళుతారు. హైదరాబాదులో ఉండేసమయంలో వీరు లేక్‌వ్యూ అతిథి గృహంలో బస చేస్తారు.

....

ఢిల్లీకి శ్రీ సంజీవరెడ్డి తిరిగిరాక

న్యూఢిల్లీ, జూన్ 30

విదేశాలలో వాల్గుబారాల పర్యటనను పూర్తి చేసుకొని కేంద్ర ఉక్కు గనులమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న ఢిల్లీకి తిరిగి వచ్చారు.

వీరు పోలియట్ యూనియన్ బ్రిటన్ పశ్చిమజర్మనీ ఫ్రాన్స్ పోలెండుల పర్యటించారు.

చిట్యాల, నేరడ ఉరుమడ్ల గ్రామాలకు విద్యుత్తు

పథకం సత్వరం అమలుకు అభ్యర్థన

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, జూన్ 30

నల్లగొండ జిల్లాలోని చిట్యాల, నేరడ, ఉరుమడ్ల, గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసే పథకాన్ని ఆంధ్ర ప్రగ్రెస్ ఎలక్ట్రికల్ బోర్డు వారు ఆమోదించియున్నారు. రామన్నపేట నల్ స్టేషన్ నుంచి చిట్యాల వరకు సుమారు 5 కి॥లో మీటర్ల దూరము 11 కె. వి. లైన్ వేసి చిట్యాల గ్రామంలో సుమారు 20 ఇండ్లకు దీపాలు, ఒక వ్యవసాయ సర్వీస్ ఇచ్చి యున్నారు. కాని ఈ పథకాన్ని ఇతర గ్రామస్థులకు విస్తరించడంలేదు.

ఈ మూడు గ్రామాల్లో సుమారు 800 వ్యవసాయ దారులు విద్యుచ్ఛక్తి వినియోగించు కొనడానికి సిద్ధంగా యున్నారు.

కిరోసిన్ కొరత

నల్లగొండ జిల్లాలో కిరోసిన్ ఆయిల్ కొరత చాలా తీవ్రంగా ఉన్నది. ఎంతవ్యయం చేసినా వినియోగదారులకు కిరోసిన్ ఆయిల్ లభించుటలేదు. జిల్లాలో మారుమూల వ్యవసాయము చాలా వరకు ఆయిల్ ఇంజన్‌లపై ఆధారపడి ఉండుటవలన ఇంజన్‌లు నడుచుటకు వలయు ఆయిల్ లభించకపోవుటచే చాలా గ్రామాలలో అనేక వ్యవసాయ కార్యక్రమాలకు అవరోధం కల్గుచున్నది.

....

భారతీయ విద్యా భవన్ ఆంధ్రప్రదేశ్ కేంద్రం

జులై 8న రాష్ట్రపతి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 30

భారతీయ విద్యా భవన్ ఆంధ్రప్రదేశ్ కేంద్రానికి జులై 8న రవీంద్రభారతిలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారు. మన దేశంలోను, విదేశాల్లోను భారతీయ విద్యా భవన్ కేంద్రాలు ఇప్పటికి 10 వరకూ ఉన్నాయి. ఇది 11వది అవుతుంది. మిగిలిన 10 కేంద్రాలూ అహ్మదాబాద్, బెంగ్లూర్, కోయంబత్తూరు, కలకత్తా, ఢిల్లీ, బొమ్బాయ్, మద్రాస్, శ్రీనగర్, డాకర్ (సెనెగల్), మారిషస్‌లలో పనిచేస్తున్నాయి.

భారతీయ విద్యా భవన్ ఆంధ్రప్రదేశ్ కేంద్రం ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మహాత్మా గాంధీ ఆత్మకథ సంస్కృత తర్జుమా "సత్యసంశోధనం" అను గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. భారతీయ విద్యా భవన్, గాంధీ స్మారకనిధి సంయుక్తముగా దీన్ని ప్రచురించాయి. శ్రీ కె. ఎం. మున్షీ ప్రణీత "సోమనాథ్", శ్రీ ఎ.పి. మీనన్ రచించిన "భారత రాజ్యాంగ చరిత్ర" అను గ్రంథాలు కూడా రాష్ట్రపతి ఆవిష్కరిస్తారు.

"దేశంలో ఐక్యతను పరిపోషించడము ఎలా" అను సమస్యపై ఈ సందర్భముగా రెండు దినాలు గోష్ఠి జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, శ్రీ కె. ఎం. మున్షీ, డా॥ బి. రామకృష్ణారావు మున్నగువారు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

మానవసేవా సమితి ఎన్నికలు

సికిందరాబాదు, జూన్ 30

మానవ సేవాసమితి సర్వసభ్యసమావేశము ఈనెల 27 తేదీ సికింద్రాబాద్ మహాంకాళి దేవాలయ ఆవరణయందు కంటాక్టరు శ్రీ కృష్ణయ్య అధ్యక్షతన జరుపబడెను. ఈ సమావేశములో రాబోవు మహాంకాళి ఉత్సవములు జరుపుసందర్భమున చేయవలసిన విస్తృతవర్పాట్లు: ఆరోగ్యవిషయము పోలీసు బందోబస్తు, ప్రముఖవ్యక్తులను ఆహ్వానించుట మొదలగు విషయములనుగూర్చి చర్చించారు. సభ్యులందరూ ఏకగ్రీవముగా కింద ఉదహరించినవారిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొన్నారు.

యస్. కృష్ణయ్య అధ్యక్షుడు, బి. ఆర్. లక్ష్మయ్య, ఎ.కె. బాలయ్య ఉపాధ్యక్షులు, అన్నం రామలింగం, పోలం వీరయ్య, భండారి సత్యనారాయణ కార్యదర్శులు, బి.ఆర్. లక్ష్మయ్య డి. రామలాల్ ఆహ్వానసంఘసభ్యులు.

రాష్ట్రపతి డా. రాధాకృష్ణ మద్రాసు చేరిక

నాల్గుదినాలు దక్షిణాదిన పర్యటన

మద్రాసు, జూన్ 30

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈ ఉదయం ప్రత్యేక ఐ.ఎ.ఎఫ్. జెట్ కాంట్లో హైదరాబాద్ నుండి బయలుదేరి మద్రాసువచ్చారు. ఆయన నాల్గు దినాలు దక్షిణాదిన పర్యటిస్తారు

మీనంబాక్కం విమానాశ్రయంలో రాష్ట్రపతి ప్రయాణంచేసిన విమానం 9-45లకు ఆగింది. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. భుజంగారెడ్డి, కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ ఓ.వి. అళగేశన్‌లుకూడా విమానాశ్రయానికి వచ్చారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ విమానాశ్రయంనుండి మైలాపూర్‌లోని తమ స్వగృహానికి వెళ్ళారు.

హైద్రాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణ కొరకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెఱుబ్బు, నరముల బలహీనత, అజీర్ణ వ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లోదవాళ్లు, బుర్రదౌర్బల్యం, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి, మొలలు మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు జులై 1 వ తేదీ సా॥ 4-00 నుండి 7-30 గం. వరకు, జులై 2 వ తేది: ఉ॥ 7-30 1-00 గం॥ మరియు సా॥ 4-00 నుండి 7-30వరకు షాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్ (ఫోన్: 35591)

వరంగల్ జులై 3వ తేది: ఉ॥ 7-30 నుండి 4-00 గం॥ వరకు సర్‌రాజ్ హోటల్ లోడ్జింగ్, లాడ్జింగ్, కాజీపేట్ స్టేషన్‌రోడ్. (ఫోన్: 262)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్లక్ష్యతాలం తప్పకుండుటకు వీరు. విమానములో ప్రయాణం చేయుదురు.

KALPA PHARMACY
Navratna Chowk,
JULLUNDUR CITY,
(East Punjab)

కాంగ్రెసు సభ్యత్వము

దాఖలు చేయు తేదీలు

హైదరాబాద్, జూన్ 30

1965 వ సంవత్సరము యొక్క కాంగ్రెసు సభ్యత్వము చేర్పించుగడువు 1965 జూన్ నెల 30వ తేదీతో ముగియగలదు. ఈసభ్యత్వము చేర్పించుగడువు ఎట్టి పరిస్థితులలోను పొడిగించబడదని అఖిలభారతకాంగ్రెసు కమిటీ వారు ఖచ్చితంగా తెలియియున్నారు కావున గ్రహించగలరు.

1965 జనవరి మొదటి తేదీనుండి, 1965 జూన్ చివరతేదీలోగా చేర్పించిన కాంగ్రెస్ సభ్యత్వముపైన మాత్రమే ఈ సంవత్సరము ఆకరులో ఎన్నికలు జరుగనున్నవనే విషయం కూడా మీకిదివరకు పలుమారులుతెలియియుంటిమి. కావున గుర్తుంచుకోగలరు.

చేర్పించిన సభ్యత్వము ఆయా సంఘాలలో దాఖలు చేయుటకు నిర్ణయించిన ఈక్రింది తేదీలను దృష్టియందుంచుకొని పాటించగలందులకు కోరుచున్నాను,

1. సభ్యత్వము వ్యక్తిగతంగా దాఖలు చేయువారు ఆయా జిల్లా కాంగ్రెసు సంఘములలో జులై నెల 20 వ తేదీలోగా దాఖలు చేయవలయును.

2. మండల, సమితి, తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘములు ఆయా జిల్లాకాంగ్రెసు సంఘములలో జులై 31వ తేదీలోగా దాఖలు చేయవలయును.

3. జిల్లా కాంగ్రెసు సంఘములు ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయములో ఆగస్టు 10వ తేదీలోగా దాఖలు చేయవలయును.

4. వ్యక్తిగతంగా దాఖలు చేయువారు సభ్యత్వ లిస్టులు (5) కాపీలు వాని సభ్యత్వ రుసుంమొత్తందాఖలు చేయవలయును.

5. మండల, సమితి, పట్టణమరియు తాలూకా కాంగ్రెసు సంఘములవారు సభ్యత్వలిస్టులు (4) కాపీలు వాని, సభ్యత్వరుసుం మొత్తం దాఖలుచేయవలయును.

6. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు మాత్రమే ఆయా జిల్లాలకోటాను మినహాయించుకొని సభ్యత్వరుసుము మరియు సభ్యత్వలిస్టులు మూడు (3) కాపీలు దాఖలు చేయవలయును,

---

ఇండియాపై భద్రతా మండలికి పాకిస్తాన్ లేఖ

న్యూయార్కు, జూన్ 30

భారతదేశంకాశ్మీర్‌లో పైచ్యాన్ని పెంచుతున్నదని పాకిస్తాన్ నేడు భద్రతా మండలికి ఫిర్యాదు చేసింది. పాకిస్తాన్ ప్రధాన డెలిగేట్ సయ్యద్ అమ్జద్ అలి భద్రతామండలికి అందచేసిన లేఖలో ఇమ్మూ కాశ్మీర్‌లోకి కొత్తగా సైనికబలాల భారతదేశం చేరవేసిందని ప్రకటించాడు.

లక్సెట్టిపేటఎం.ఎల్.ఏ; మరి 8మందిపై పోలీసు ఫిర్యాదులు

ఆదిలాబాద్, జూన్ 30

ఆదిలాబాద్‌కు చెందిన రాష్ట్ర పోలీసు శాఖ అధికారులు లక్సెట్టిపేట మునిసిఫ్ మాజిస్ట్రేటువద్ద లక్సెట్టిపేట ప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీ పీతాంబరరావు, ఆతని కుమారుడు శ్రీనివాసరావు మరి ఏడుగురు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీజర్ కోడుసెక్షను 110 క్రింద ఫిర్యాదు దాఖలు చేస్తూ వారి నడవడిక బాగులేదనియనై వారిని నిర్బంధంలో ఉంచవలెనని అన్నారు.

ప్రతివాదులు శ్రీ పీతాంబరరావు ఆతని సహచరులు దొరబాబు అను శ్రీనివాసరావు కమ్మల వెంకటి, కమ్మల అశాగాలు, మునవర్ అలీ, కమ్మల లచ్చయ్య, సూరం పుల్లయ్య, సప్పా చంద్రయ్య, కాసరి ధర్మయ్య శాంతికి భంగము కలిగించు దుష్కార్యములను చేయడము లేక, చేయుటకు ప్రయత్నించుట, లేక అట్టి కార్యములకు దోహదమిచ్చుట మొదలగు పనులలో జోక్యము తీసికొనుచున్నారని ఫిర్యాదు చేయబడెను. చార్జిషీటులో ఇతరులను బలవంత పెట్టుట, ఇతరుల స్థలంఆక్రమముగానాక్రమించుకొనుట స్త్రీల శీలమునకు భంగము కలిగించుట మొదలగు 80 దుష్కార్యములను ఈ ప్రతివాదులు అప్పుడప్పుడు చేసినట్లు విశదీకరింపబడ్డాయి. వీరు అన్నిటికి తెగించి హానికరమైన పనులు చేయుచున్నారని వీరిని విచ్చలవిడిగా వదలిపెట్టడము ప్రజల భద్రతకు చాల అపాయకరమని కూడ చార్జిషీటులో వివరింపబడింది.

హజారా మద్రాసు మెయిలులో దొంగతనాలు

కలకత్తా, జూన్ 30

హజారా-మద్రాసు శీఘ్ర మెయిలులో తగిలించు హైదరాబాదు. హజారా మూడవతరగతి భాగపు రెండు మూడు తరగతుల చేరిక డబ్బాలో 4 సీట్లు రిజర్వు చేయుటకు దొరకగలవని ఆగ్నేయరైల్వే పబ్లిక్ రిలేషన్సు అధికారి ప్రతిభా ప్రకటన చేశారు. 800 కిలోమీటర్లకు పైగా ఈ మెయిలునందు ప్రయాణము చేయదలచిన ప్రయాణీకులు 25 పైసలు రిజర్వేషనుఫీజునిచ్చి ఈ అవకాశమును ఉపయోగించుకొనవచ్చునని ఆ ప్రకటనలోఉంది.

ఒరిస్సా శాసన సభకు

స్వతంత్ర పార్టీ అభ్యర్థి గెల్పు

భువనేశ్వర్, జూన్ 29

కోంజార్ జిల్లా కోంజార్ నియోజక వర్గంనుండి ఒరిస్సా శాసనసభకు జరిగిన ఉపఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థి కరుణాకర ప్రధాన్ ఎన్నికయినాడు. ఈతను కాంగ్రెస్ అభ్యర్థి బంకిమ్ చంద్ర దాస్‌ను 1818 ఓట్ల తేడాతో ఓడించాడు.

ప్రపంచ వ్యాపారంలో గుత్తాధిపత్యం

70-80 శాతం వ్యాపారాన్ని కేవలం 2శాతం సంఖ్యగ కంపెనీలే నిర్వహిస్తున్నాయట

లండన్, జూన్ 30

ప్రపంచ దేశాలన్నింటా జరిగే మొత్తము వ్యాపారంలో 70-80 శాతం వ్యాపారాన్ని ప్రపంచములోని వ్యాపార సంస్థలలో 2 శాతముకన్న తక్కువ సంఖ్యలోఉన్న సంస్థలే నిర్వహిస్తున్నట్లు ఉత్పత్తి సంస్థల ప్రపంచ వివరాలను గురించిన సేకరణ ద్వారా తెలుస్తున్నది.

ఇంటర్నేషనల్ మేనేజ్‌మెంటు అను పత్రిక పరిశోధకా విభాగంవారు ఈ పరిశీలన జరిపించారు. 152 దేశాల్లో 80 నెలలపాటు ఈ పరిశోధన సాగించబడింది. ప్రపంచంలో ఈనాడు ఉత్పత్తి, సప్లయి వ్యాపారంలో ప్రధాన భాగం 20687 కంపెనీల ద్వారా నిర్వహించబడుతున్నదని తేల్చబడింది.

అమెరికాలో 70 నుండి 80 శాతం వ్యాపారాన్ని ఒక్క శాతం మాత్రమే ఉన్న 8500సంస్థలు నడుపుతున్నాయి. అమెరికా, కెనడాలు మినహాయిస్తే మిగిలిన అన్నిదేశాల్లో 17187 కంపెనీలు-అంటే ఒకటిన్నర శాతం-ఇలాగే 70-80 శాతం వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. మరో 1600 కంపెనీలు కలిసి 80 శాతం వ్యాపారము చేస్తున్నాయి.

×

"సక్రమ రీతిలో డిజిల్ ఆయిల్‌ను సరఫరా చేయండి"

పరిశ్రమలకు మోటార్ యూనియన్ విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 30

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు దిగుమతి చేసుకొంటున్న హైస్పీడ్ డిజిల్ ఆయిల్ నిలువలను సక్రమ రీతిలో సరఫరా చేయడానికి త్వరిత గతిన చర్యలు తీసుకొనకపోయిన పక్షములో రవాణాసర్వీసులు బాగా దెబ్బతినగలవని అఖిల భారత మోటారు యూనియన్ కాంగ్రెసు వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కాంగ్రెస్ మ్యానేజింగ్ కమిటీ ఇక్కడ 26, 27 తేదీలలో సమావేశమైంది. హైస్పీడ్ డిజిల్ ఆయిల్ కొరతను నివారించడానికి ప్రభుత్వ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పైఖరి సహాయకరంగా లేదని, బొంబాయిలో ఆక్సాయి పన్ను విధించడం సక్రమమైనది కాదని ఈ సమావేశంలో చర్చలు జరిగాయి.

డిజిల్ ఆయిల్ కొరత వల్ల ప్రయివేటు రవాణా సంస్థలు తమ సర్వీసులను ఆపు చేయవలసివస్తున్నదని వారికి ప్రభుత్వం పన్నులలో తగ్గింపుచేసి సహాయపడవలసిందని ఒక తీర్మానము ద్వారా కోరారు.

బొంబాయి కార్పొరేషన్ వారు వివిధసామగ్రులపయిన ఆక్సాయిపన్ను విధించి, ఆక్సాయి పోస్టుల వద్ద లారీ ఆపరేటర్లు 8 నుండి 10 దాకా ప్రతిసారి వేచివుండేట్టుచేస్తున్నారని ట్రక్కు డ్రయివర్లు కనీస సౌకర్యాల కోసము ఆయా పోస్టులవద్ద కార్పొరేషన్ అదనపు సిబ్బందిని నియమించి ఏర్పాట్లు చేయవలసిందని మరో తీర్మానము ద్వారా ఈ కమిటీ కోరింది.

విజయవాడపాలసప్లయ్ ప్రాజెక్టుకు సహాయం

లీడ్స్‌లో ప్రదర్శన

లండన్, జూన్ 30

ఆంధ్రప్రదేశ్, విజయవాడ పాలసప్లయ్ ప్రాజెక్టుకు ఆకలినుండివిముక్తి ఉద్యమం తరపున విరాళాలు సేకరించే కార్యక్రమం ఆఖరి దశగా లీడ్స్‌లో "భారతదేశంలో లక్షలాది ప్రజలకు పాలు" అనే ప్రదర్శన ఏర్పాటైంది.

ఈ ప్రాజెక్టుకుసహాయంగా లీడ్స్ నగరము పౌ 92,000లు రు. 12.26 లక్షలు వసూలు చేసినది. ఇంత ఎక్కువ మొత్తం మరే కార్యక్రమానికీ వసూలు కాలేదు. ప్రదర్శనలో పాలు అమ్మగా వచ్చే డబ్బును విజయవాడ పాలసప్లయ్ ప్రాజెక్టుకు విరాళంగా పంపిస్తారు.

కాశ్మీర్‌లో అంతర్జాతీయ టూరిస్ట్ హోటల్

కేంద్ర ప్రభుత్వంచే కోటి రూపాయలు మంజూరు

శ్రీనగర్, జూన్ 30

కాశ్మీర్‌లో అంతర్జాతీయ టూరిస్టు హోటల్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వ టూరిజం మంత్రిత్వ శాఖ కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

ఇటువంటి టూరిస్టు హోటళ్ళు మరో ఐదు చోట్ల దేశంలో ఏర్పాటు కానున్నట్లు కూడా తెలుస్తున్నది.

పైలెట్ అమెరికన్ పైలట్ ప్రయాణం

కలకత్తా, జూన్ 30

భువనేశ్వర్‌లో ఆగిన అమెరికా విమానపు పైలట్ ఇ.బి. డేవిస్ సోమవారం నాడు పోలీసు కస్టడీ నుండి విడులైన తర్వాత ఈ ఉదయం భువనేశ్వర్ నుండి కలకత్తా మీదుగా పైలెట్ తైలు దేశానికి,

కరాచీ నుండి కలకత్తా వెళ్తూ భువనేశ్వర్‌లో తన విమానాన్ని దింపుకున్న ఈ అమెరికన్ పైలట్‌ను జూన్ 15 నుండి నిర్బంధంలో ఉంచారు. అమెరికాలోని ఒక ప్రయివేటు సంస్థ ఆ విమానాన్ని తైవాన్‌లోని ఒకరికి అమ్మగా ఆ విమానం అందజేయడానికి బాస్టన్ నుండి ఈ పైలట్ తీసుకుపోతుండగా ఈ సంఘటన జరిగింది.

రాష్ట్ర ధాన్యం విత్తనాల వర్తకులసంఘం ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 30

ఆంధ్రప్రదేశ్ ధాన్యం విత్తనాల వర్తకుల సంఘం వార్షిక సమావేశము 29 వ జరిగి 65 - 66 సంవత్సరానికి ఈ దిగువ కార్యకర్తలు ఎన్నికైనారు:

శ్రీ కె. సీతయ్యగుప్త (అధ్యక్షుడు), శ్రీ కల్వ సూర్యనారాయణ, శ్రీ మోహన్‌లాల్ వ్యాస్ (ఉపాధ్యక్షులు), శ్రీ శిగ్రాం సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి), శ్రీ కొడిపేటి వెంకటరత్నం (సంయుక్త కార్యదర్శి) శ్రీ మహావీర్ ప్రసాద్ (కోశాధికారి).

నేడే చూడండి

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:

మంగమ్మ శపథం

దర్శకత్వం.
బి. విఠలాచార్య

కా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

రీగల్-హైదరాబాద్

2 ఆటలు: 6-30, 9-30

—ఉషా ఫిల్మ్స్ రిలీజ్

12 వ సంయుక్త వారం

బసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి వరంగల్ — శ్రీనివాస్ మహాల్ ఖమ్మంమెట్ట

—వాడి రిలీజ్

8 సంయుక్త వారం



కా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం.

సాగర్ ప్యారడైజ్ (హైదరాబాద్) (సికింద్రాబాద్)

రోజు 8ఆటలు 2-30, 6-00, 9-30

రామా ప్రభాత్ సుందర్ వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్ట

నేటి రాత్రి

మూవీ ఫేర్స్:

అధిరాత్ కే బాద్

కా: అశోక్‌కుమార్, రాగిణి, కైలేష్‌కుమార్

దర్శకత్వం: నానాభాయ్‌భట్

సంగీతం: చిత్రగుప్త.

రాయల్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

రోజు 8ఆటలు: 3-30, 6-30, 9-30

—మహేశ్వరి రిలీజ్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

అమ్మకం ప్రకటన

ఇసామియాబజార్ ఆజాద్ మార్కెట్‌లోని రియర్ సైడ్ మల్లీల సెంబర్లు 18 నుండి 31 మరియు వివిధ మార్కెట్లలో ఖాళీ మల్లీలు, స్టాల్స్ స్వాధీనపు హక్కుకై హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారుషహా ఆరోగ్యశాఖ వైద్యాధికారి కార్యాలయములో 8-7-1965 సా॥ 2-00 గం. బహిరంగ వేలంలో అమ్మకం జరుపబడును.

ఉద్దేశ్యంగల పాటదార్లు (ప్రతి మల్లీకి) రు. 100/- (ప్రతి స్టాల్‌కు) రు. 50/- వేలం ప్రారంభమునకు పూర్వం మున్సిపల్ ట్రెజరీలో డిపాజిట్ చేయవలెను. అమ్మకం నిబంధనలు, పరతులన్నీ మున్సిపల్ కార్పొరేషన్ మార్కెట్ శాఖనుండి ప్రభుత్వ సెలవులతప్ప మిగతా రోజులలో ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(సం) కమీషనర్
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నోటు: పాటదార్లు మల్లీ, స్టాల్స్‌కు కిరాయరేటు పాట పాడవలెను.

కమలానెహ్రూ గర్ల్స్ పాలిటెక్నిక్, హైద్రాబాద్

ప్రవేశపు తేది పొడిగింపు

కొన్ని యోగ్యతా పరీక్షా ఫలితములు ఆలస్యంగా ప్రచురించియున్నందున మార్కుల పత్రములు పంపించుటలో యిబ్బంది అయినందువలన యీ పాలిటెక్నిక్‌లోని వివిధ కోర్సులకు దరఖాస్తులు పంపుట తేదిని 17-7-65 సా॥ 2-00 గంటల వరకు పొడిగించడైనది. మార్కుల పత్రములు, ఇతర సర్టిఫికెట్లు లేకుండా దరఖాస్తులు రిజిస్టర్ చేయించిన దరఖాస్తుదార్లందరు పైన పేర్కొన్నట్టి పొడిగింపు తేది సమయంలోపు అట్టివాటిని అందజేయవలసినదిగా తెల్పనైనది. అసంపూర్తి దరఖాస్తులు, గడువు తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

ప్రిన్సిపాల్

రెండు నూతన బంగ్లాల

గొప్ప వేలం అమ్మకం

1. నాంపల్లి మార్కెట్ వద్ద 8 మల్లీలతో గల ఒక రెండంతస్తుల బంగ్లా 4-7-1965 ఉ॥ 9-0 గం॥ ప్రదేశంలో స్వాధీనంతో తుదిగా వేలం వేయబడును.
2. మురాద్‌నగర్‌లో నూతన డిజైనులో నూతనముగా నిర్మించిన కాటేజ్ 4-7-65 సా॥ 3-0 గం॥ ప్రదేశంలో స్వాధీనంతో తుదిగా వేలం వేయబడును.

ఇతర వివరములకు: సంప్రదించండి.

యునైటెడ్ బిజినెస్ కార్పొరేషన్
హిమాయత్‌నగర్, హైదరాబాద్.



హైదరాబాద్-ఎ

శుక్రవారం జులై 2

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00తె-వా, 7-15 సంకీర్తనం, 7-20 గాంధీ మార్గము, 7-45 ఆశాలతా కులకర్ణి: ఖయాల్, 8-00 అం-వా, 8-15 లలితసంగీతము: మల్లాది అన్నపూర్ణ, 8-30 పాశాల సావిత్రిదేవి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50 తె.వా, 2-00 చిత్రసీమ, 2-10 ఉ-వా, 2-20 నివాళి నివాళి వాసార్నాయక్.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి పరె, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ బి పరె, 8-55 టాఫిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్యసందిని, 9-45 ఆశాలతా కులకర్ణి, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాద్ ఎ పరె, 2-10 నాదస్వరం, కారుకురిచి పి. అరుణాచలం.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ పరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 జయభేరి, 7-45 ఎమ్. బాలమురళీకృష్ణ, 8-55 హైదరాబాదు ఎ పరె, 9-15 జరుగుతున్నసంఘటనలు, పరిసంగము, 9-30 హైదరాబాదు ఎ పరె, 9-45 పాశాల సావిత్రిదేవి, 10-30 హైదరాబాద్ ఎ పరె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్. సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 తమ నెల పాట, 7-20 గాంధీ మార్గము, 7-45 హరిత్యాగ శంకర రామ నరసింహ శాస్త్రి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, 8-30 హైదరాబాద్ పరె.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 గోటు వాద్యం: నిలయ విద్వాంసుడు, 12-15 వార్తలు, వ్యాఖ్యాన, 12 30 కార్మికుల కార్యక్రమము. 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి, 7-45 సంగీత కచేరి. 8-55 టాఫిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్ 9-25 విరామ సంగీతం, 9-30 సాహిత్యసందిన, శుకసప్తతిలో కనిపిస్తున్న సంఘ పరిస్థితి ప్రసంగము, కె. వి. ఆర్. నరసింహం, 9-45 హరిత్యాగ శంకర రామ నరసింహ శాస్త్రి, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

16 వ వారం

రాహత్-ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

సెలెక్టు-బొల్లారం

రోజు 2-30, 6-00, 9-30

8 వ వారం

రాజరాజేశ్వర్ - వరంగల్

4 వ సంయుక్త వారం!

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30.

అడ్వాన్స్ బుకింగ్:

దీపక్ — హైదరాబాద్ ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు.
నటరాజ్ — సికింద్రాబాద్ ఆటల వేళల్లో.

రేపే సా॥ 3-30 కు గొప్ప విడుదల

భారతనారీ సతీత్వమహిమను వేనోళ్ల చాటే
ప్రాచీన సంప్రదాయ వైశిష్ట్యాన్ని నిరూపించిన మహావిప్రత పౌరాణికగాథ

ఆదర్శలోక్ సమర్పించు:

మహాసతి బెహుల

(వాగపంచమి కథ)

నిర్మాత: ఆదర్శ్ దర్శకత్వం: శాంతికుమార్
సంగీతం: శివరామ్

తా॥ మహిపాల్, జయమాల, నిరంజన్ శర్మ, నాజి, ఉల్లాస్, సచిన్ శంకర్, లలితపవార్.

క్రిష్ణ హైదరాబాద్ | సుభాష్ ముషీరాబాద్ | శీష్ మహల్ అమీర్‌పేట

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

రూప్ కళా పిక్చర్స్ సమర్పించు మహిపత్రా షాస్:

* పూర్ణిమ *

దర్శకత్వం: నరేంద్రసూరి. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

కథ, సంభాషణలు: ఎస్. ఎమ్. అబ్బాస్.

తా: మీనాకుమారి, ధర్మేంద్ర, అనితాగుహ, నజీర్ హుసేన్, దుర్గాఖోటె, హనీఇరానితో ప్రవీణ్ చౌదరి, బాబ్లు, మహమూద్.

త దు ప రి మా ర్పు:

నౌరంగ్ ఏర్ కండిషన్డు, హైదరాబాద్ | మినర్వా నిజాంద్రాబాద్

నేడే చూడండి! నేడే చూడండి!

థియేటర్లు ప్రేక్షకులచే కిక్కిరిసి పోవుచున్నవి. ప్రజలు, పత్రికలు పొగడుచున్నారు. ప్రారంభం తప్పక చూడండి.

కమల్ - హైద్రాబాద్ * అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2.30, 6.00, 9.30.

మరియు రాజరాజేశ్వరి - వరంగల్ వాణీ రిలీజ్.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

30-6-1965

తెల్ల జొన్నలు	69-72
పచ్చజొన్నలు	62-64
పసుపు	85-120
చిన్నకందులు	66-71
పెద్ద కందులు	82-87
తేనెట్లు	78-84
మినుములు	58-65
శనిగలు	113-115
పులవలు	60-61
బెల్లము	36-48
సజ్జలు	65-70
మక్కజొన్నలు	53-54
మిర్చి	160-200
చింతపండు	180-180
పుల్లిగడ్డ	14-00, 16-55
బన్సి గోధుమలు	110-180
యెర్రగోధుమలు	90-90
మక్కగోధుమలు	105-105
కుసుమలు	72-78
నువ్వులు	140-185
యిలాతిపలుకు చిన్నది	98-110
" పెద్దది	189-140
ఆముదాలు	72-81
పెద్దకందిపప్పు	115-117
చిన్నకందిపప్పు	98-101
మినుపపప్పు	80-87
పెసరపప్పు	108-111
శనిగపప్పు	125-130
సరిళనగపప్పు	112-118
ధనియాలు	158-160
యిలాతికాయ	85-95
అనుములు తెల్లవి	63-65
వోము	60-70
నూనె	24-50న.
కల్లిపిండి	84-
యెరండికల్లి	28-50న.

21 లక్షలతో అంబర్‌పేట మురుగు కాల్వ విస్తరణ

కార్పొరేషన్ మంజూరు: ఇతర పథకాల్ని గురించి మేయర్ వివరణ

హైదరాబాద్, జూన్ 30

అంబర్‌పేట్ దగ్గర ఉన్న మురుగు కాల్వను విస్తృత పరచడానికి హైదరాబాదు పురపాలక సంఘం 21 లక్షల రూపాయలను మంజూరు చేసినది. ఈ కాల్వను విస్తృత పరచడంవల్ల 4వేల ఎకరాలభూమి సాగుబడి క్రిందికి వస్తుందని తెలుస్తున్నది. నిన్న సాయంత్రం జరిగిన కార్పొరేషన్ సమావేశానికి మేయర్ శ్రీ శ్యామరావు అధ్యక్షత వహించారు.

భారతప్రభుత్వము సూచించిన అభివృద్ధి కార్యక్రమాన్ని అనుసరించి కూరగాయలు ఇతర ఆహార ధాన్యాలను ఎకరాకు ఎక్కువ పండించాలనే ఉద్దేశముతో ఈ పథకాన్ని కార్పొరేషన్ ఆమోదించింది.

ప్రస్తుతము ఈ మురుగు కాల్వ అంబర్‌పేటనుండి 7 మైళ్ళ పొడుగునా పారుతుంది. దీనిని 12 మైళ్ళ వరకు పొడిగించి, 100 క్యూసెక్కుల నీటి సరఫరాద్వారా 4వేల ఎకరాల భూమిని సాగుదల క్రిందికి తీసుకరావాలని ఈ పథకము ఉద్దేశము. ఈ పథకము అమలు జరిగిన తర్వాత కార్పొరేషనుకు దీని ద్వారా ఏటా 2 లక్షల రూపాయల ఆదాయము వస్తుంది.

నిన్నటి సమావేశములో సభ్యులందరు ఈ పథకానికి సుముఖముగానే ప్రసంగించారు, కాని పథకము అమలు పరిచేటప్పుడు చాల జాగ్రత్తగా వ్యవహరించవలసిందని వారు హెచ్చరించారు. అతర్వాత కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ ఈపథకముయొక్క ముఖ్య అంశాలను వివరిస్తూ నగరములోని చెత్తా చెదారాన్ని ఒక చోట చేర్చి ఎరువుగా మార్చి అమ్మడానికి ఇంతకు పూర్వము ఒక పథకాన్ని కార్పొరేషన్ ఆమోదించిందని, నగరము సరిహద్దు ప్రాంతాలలో నాలుగుచోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, చెత్తను ఎత్తుక వెళ్ళి అస్థలాలల్లో చేర్చడానికి ఇంతవరకు 60 లారీలను కొన్నామని, మరో 20 లారీలను కూడా త్వరలోనే కొనగలమని ఆయన వివరించారు. ఈ పథకానికి 20 లక్షల రూపాయలు వ్యయము అవుతుంది.

మరో పథకము క్రింద నగరములో ఆధునిక సౌకర్యాలతో కూడుకున్న ఒక కళేలాను నిర్మించాలని, అందులో శీతలీకరణ సౌకర్యాలను సమకూర్చి, ఆ కళేలాలో వైప్రాదక్షుపల్లమందులు తయారుచేసే అవశాలాన్ని వినియోగించుకోవాలని, అక్కడ నిల్వగా ఉండే రక్తాన్ని ఎరువుల క్రిందికి మార్చడానికి కార్యక్రమాన్ని రూపొందించుమని కమిషనర్ చెప్పారు. ఈపథకానికి 1.5 లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

ఈ పథకాలకు ఆర్థికఖర్చులకు కేంద్ర ప్రభుత్వము నిధులను కేటాయించింది. వీటిని 25 నుండి 30 ఏళ్ళలోగా తిరిగి కార్పొరేషన్ ప్రభుత్వానికి చెల్లించాలి. ఇంతవరకు భారత ప్రభుత్వ కార్పొరేషన్‌కు 40 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

మేయర్ విదేశ పర్యటన అనుభవాలు

ఇటీవల బెల్‌గ్రేడ్‌లో జరిగిన 17వ అంతర్జాతీయ స్థానిక పరిపాలన మహాసభలకు భారతదేశమునుండి వెళ్ళిన మేయర్ శ్రీ శ్యామరావు హైదరాబాదుకు తిరిగి వచ్చిన తరువాత ఇక్కడ సంభాషిస్తూ లండన్‌లో ఉన్న స్థానిక కౌంటీల మాదిరిగానే హైదరాబాదు నగరము ఇంకా ఇతర భారతదేశ నగరాలలో పురపాలకసంఘాలను మనకు తగిన రీతిగా మార్చుకొని రూపొందిస్తే పరిపాలనా వ్యవస్థ బాగుపడగలదని అభిప్రాయము వెలిబుచ్చారు.

కార్పొరేషన్ కార్యాలయంలోని తమ ఛాంబర్సులో నిన్న సాయంత్రం మేయర్ పత్రికా విలేఖరుల సమావేశములో ప్రసంగించారు. బ్రిటన్‌లోని స్థానిక సంస్థలైన కౌంటీలు పోలీసు బందోబస్తు, నీటిసరఫరా, అగ్నినిర్వాపక దళము, విద్యుచ్ఛక్తి, విద్యా, ప్రజల ఆరోగ్యము మొదలైన వాటినన్నింటిని స్వయముగా నిర్వహిస్తున్నాయి. వాటి విధులు, బాధ్యతలు చాలా విస్తృతమైనవని మేయర్ చెప్పారు. ఇక ఆహార పదార్థాలలో, మందులలో కల్తీ చేయడము అనేది యూరోపు దేశాలలో అసలులేదని, మన దేశములోని ఈకల్తీ అక్రమ వ్యాపారము అధికముగా ఉందని ఆశ్చర్యము వెలిబుచ్చుతూ, పౌరులలో భావ పరివర్తన రావడానికి జాతీయ స్థాయిలో కృషి జరుగాలని ఆయన అన్నారు.

ఇంగ్లాండు, మాస్కో, ప్యారిస్, బెర్లిన్ నగరాలలో నివాస గృహాల సమస్యను పరిష్కరించడానికి బహు అంతస్తుల భవనాలను నిర్మించారని అదే పద్ధతిని మనం కూడా పాటించాలని మన స్వర్గీయ నెహ్రూ కూడా పలహా ఇస్తూండేవారని ఈ బహు అంతస్తుల భవన నిర్మాణం వల్ల నగరాలలో మురికి-చెత్త సమస్య ఉండదని, పుండ దానికి ఇళ్ళుకూడా దొరుకుతాయని శ్రీ శ్యామరావు వివరించి చెప్పారు.

యూరోపు నగరాలలో కూడా ట్రాఫిక్ సమస్య ఇంకా తీరలేదని, ముఖ్యంగా స్థానిక సంస్థల కార్యకలాపాలు నిజయవంతం కావాలంటే పౌరులలో నాగరిక స్వచ్ఛత, చైతన్యము రావాలని మేయర్ కోరారు.

శ్రీఆలపాటి మృతిపట్ల సంతాపం

స్థానిక పరిపాలన మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మృతి పట్ల మేయర్ శ్రీ యం.ఆర్. శ్యామరావు తమ గాఢసంతాపాన్ని వెలిబుచ్చారు.

తాను బెల్‌గ్రేడ్‌కుపోకముందే శ్రీ ఆలపాటిని కలిశానని, తిరుగు ప్రయాణంలో తానువారు మృతిచెందారనే వార్తవిని చాలా బాధపడినానని, వారి సమర్థవంతమైన పరిపాలనా నిర్వహణకు తన జోహార్లు అని మేయర్ శ్రీ శ్యామరావు శ్రద్ధాంజలిని అర్పించారు.

యు. ఏ. ఆర్. కు ఆస్ట్రేలియాగోధుమలు

రెండు నౌకల ద్వారా రష్యా సప్లయి

అలెగ్జాండ్రియా, జూన్ 30

రష్యాప్రధాని కోసిగిన్ ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు సప్లయి చేయడానికి వాగ్దానంచేసిన గోధుమ ధాన్యం 11500 టన్నులు తీసుకొని రెండో కొత్తగా రష్యానౌక అలెగ్జాండ్రియా చేరింది. మొత్తం 8 లక్షల టన్నుల గోధుమ సప్లయికి కోసిగిన్ వాగ్దానం చేశాడు. ఆస్ట్రేలియానుండి రష్యాకు ప్రయాణం చేస్తున్న ఈనౌకను మధ్యలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ మళ్ళించారు. గత ఆదివారం నాడు 8845 టన్నుల గోధుమతో మరోనౌక కూడా చేరింది. ఈగోధుమలు ఆస్ట్రేలియాలో పండినవి.

బందిపోట్లతో సంఘర్షణలు

మొత్తం నల్గురు హతం

గ్వాలియర్, జూన్ 30

ఈవారములో మొరేనా, గూనా జిల్లాల అటవీ ప్రదేశములలో మధ్యప్రదేశ్ పోలీసువారికి ఆ ప్రదేశములలోని ప్రముఖ బందిపోటులకు మధ్య రెండుపార్లు సంఘర్షణలు జరిగాయని ఇచ్చట వెలువడిన అధికారవార్తల వల్ల తెలియవస్తున్నది. మొరేనాజిల్లా సింహోనాపోలీసు సర్కిలుకు సంబంధించిన కటలవురాగ్రామమువద్ద ఛద్దా సింగు, మఖన్‌సింగుల సంయుక్త గ్యాంగులు పోలీసువారితో నిలిచి హోరాహోరీగా కొట్లాడిరి. పోలీసువారు ఈ కొట్లాటలో ఇద్దరు బందిపోట్లను, వీరికి ఆశ్రయమిచ్చుచుండిన మరిఇద్దరు వ్యక్తులను చంపివేశారు. ముగ్గురు సంబంధించిన మరిఇద్దరిని పట్టుకున్నారు. ముగ్గురివద్ద ఎత్తుకు పోబడిన ఒకస్త్రీని విడుదల చేయగలిగారు

రెండవ సంఘర్షణ గూనాజిల్లా ముంగావలిపోలీసు సర్కిలుకు సంబంధించిన డోంగ్రాఅను గ్రామమువద్దసోమవారమునాడు జరిగెను. ఈ సంఘర్షణలో పోలీసువారిచే ఘాటియాగ్యాంగుకు సంబంధించిన లాచూసింగు చంబలెను మరిఇద్దరికి గాయాలు తగిలాయి. పోలీసువారు బందిపోటులవద్దనుండి ఒక రైఫిలు అనేక చుట్టలతోటాలను, వారిబృందములోని దయాలోధ్ అను స్త్రీకి సంబంధించిన కొన్ని ఆభరణములను స్వాధీనము చేసికొన్నారు.

నేడే సా॥ 3-30కు గొప్ప విడుదల

భారతనారీ శక్తిభావాన్ని చిత్రీకరించే మహోజ్జ్వల పౌరాణిక చిత్రం.

రంగ్ లోక్స్:

మహాసతి అనసూయ

తా॥ అనితాగుహ, సాహుమోదక్, జయశ్రీగాడ్కర్, బాబులు, శివన్, సుందర్, టుబ్‌టుబ్, అమింకుమార్.

దర్శకత్వం: ధీరూభాయ్‌దేశాయ్. లిరిక్స్: భరత్ వ్యాస్. సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి.

అశోక్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—విజయ రిలీజ్.

నేడే మ॥ 12-00 గం॥ మ్యాట్నీతో బ్రహ్మాండమైన విడుదల

అలిండియా పిక్చర్స్ సమర్పించు:

సిందబాద్ - అలీబాబ & అల్లాఉద్దీన్

(ఈస్టుమన్ కలర్)



ప్రభాత్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: మ॥ 12-00, 3-15, 6-30, 9-30

తీరందాజ్ గుల్బర్గా | మోహన్ పరంగాబాద్ | లిబర్టీ బాంబేడ్

—మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్.

8-7-65 గురువారం గొప్ప విడుదల

మంచివారికి అండదండగా దుష్టబుద్ధులకు సింహస్వప్నంగా చరించి ఎక్కడకన్నా ఎక్కడనిన్నా తానేయై మసలిన "ఆకాశరామన్న" అతివిచిత్ర సాహసగాథ.

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

దర్శకత్వం: జి. విశ్వనాథం. సంగీతం: కోదండపాణి

తా: కాంతారావు, రాజశ్రీ, రాజనాల, రామకృష్ణ, బాబు ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, చదలవాడ, రాజబాబు, వాణిశ్రీ, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

అశోక్ - హైదరాబాద్ | రాజేశ్వర్ - సికింద్రాబాద్

మరియు మార్కండేయ — వరంగల్

— పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and published by N. Narotham Reddy
M. A. for the Golkonda Publications Ltd.
Golkonda Printing Press Hyderabad (A.P.)